# ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా
# The Bombay Andhra Mahasabha & Gymkhana

జూన్ - 2008









చరిత్రాత్మకమైన పుస్తకావిష్కరణ ...

తెలుగు భాషా, సాహితీ, సంస్కృతి, కళల, క్రీడల వార్తా విశేషాల ..

# దర్పణం

# ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా
# The Bombay Andhra Mahasabha & Gymkhana
10-C, Lakhamsi Napoo Road, Dadar (E), Mumbai - 400014. Tel. 24144377 / 24144388, Fax: 24119832.


## మా మాట

అందరికీ నమస్కారం..!

ప్రస్తుత సమాజంలో మనిషి 'అందని ద్రాక్షపళ్ళు పుల్లన' అనుకొని సంతృప్తి పడడం లేదు. అందుకునేందుకు శాయశక్తుల ప్రయత్నిస్తున్నాడు. రాత్రనకా, పగలనకా, అందని దానికై అర్రులుచాస్తూ, అందుకోవాలనీ తాపత్రయపడుతున్నాడు.

ఈ తాపత్రయంలో మానవ సహజ సద్గుణాలను మరిచి పోతున్నాడు.

పరుగో... పరుగో...పరుగు...!

ఎందుకు పరుగెడుతున్నాడో తెలియకుండానే, ఆయాస పడుతూ, పడుతూలేస్తూ, ఆత్మీయతల్ని, అనుబంధాల్ని, అనురాగాల్ని అడ్డంకులుగా భావిస్తూ, అర్థంలేకుండా పరుగెడుతున్న మనిషి... నవ్వడం మరిచిపోయాడు. సంసార సాగరాన్ని ఈదేందుకు, కీర్తికాంక్షల ఎండమావుల్ని దాటేందుకు, ఒక డబ్బు మాత్రమే సరిపోదు. పరపతి పనికిరాదు.. మానసిక ఉల్లాసానికై, సింహస్వప్నాలైన సమస్యల్ని చిటికెన వేలుతో ఓడించడానికై, శారీరక ఆరోగ్యానికై "నవ్వడం" అత్యవసరం.

నవ్వుతూంటే పరిసరాలు పరవశిస్తాయి.

నవ్వుతూంటే అవయవాలు హాయి పొందుతాయి..

నవ్వేందుకు ఎంట్రీఫీజు గానీ, మెంబర్‌షిప్ మొత్తంగానీ, డోనర్ పాస్‌లు గానీ, డోనేషన్స్ గానీ చెల్లించాల్సిన అవసరం లేదు. మరెందుకాలస్యం...?

నవ్వుకుందాం రండి!! నవజీవన సుస్వర గానాలాపనలో, నవ్వుల రాగ మంజీరాలు విరబూయించేందుకు కలిసి రండి! కదలిరండి !!

**మూల సిద్ధారెడ్డి**
(అధ్యక్షుడు)

**భోగ సహాదేవ్**
(ప్రధాన కార్యదర్శి)


ఇందులో...

- స్పందనలు..
- జరిగిన కార్యక్రమాలు
- జరుగబోవు కార్యక్రమాలు
- కవితలు, కథలు
- బాల దర్పణం
- హాస్యవల్లరి
- వింతలు విశేషాలు
- ప్రత్యేక వ్యాసాలు

ఇంకా.. ఎన్నో...
ఎన్నెన్నో...



సారథ్యం
మూల సిద్ధారెడ్డి

ప్రధాన సంపాదకులు
భోగ సహాదేవ్

సమన్వయ సంపాదకులు
సంగెవేని రవీంద్ర

ఈవెంట్ మేనేజర్స్
మట్టి జనార్దన్
కె. భాస్కర్ రెడ్డి
డా॥ విజయ సారథి
బి. ఎస్.రావు (శేషు)

సహసంపాదకులు
నడిమెట్ల యెల్లప్ప
శ్రీమతి పద్మరాజ్ కుమార్
దాస చంద్రకాంత్
శ్రీమతి టి. కమల కుమారి

# గతమాసపు దర్పణం పై పాఠకుల స్పందన..



### దర్పణం... చిరకాలం వర్ధిల్లాలి..

**దర్పణం..** ఒక మాస పత్రికగా ఆంధ్ర మహాసభ అధ్వర్యాన సంగెవేని, సిద్దారెడ్డి, సహాదేవ్‌ల సమిష్టి టీమ్ వర్క్‌తో ముందుకు వెళ్ళుచున్నందుకు నా ప్రత్యేక అభినందనలు, ఆంధ్ర మహాసభ చారిత్రక ప్రాధాన్యతను గుర్తింప చేసే వివరాలు రాబోయే సంచికలలో ప్రచురించాలని కోరుచున్నాను. అలాగే 18 వ శతాబ్దం నుంచి ఏర్పడిన కుల, కులేతర సంఘాల చారిత్రక సామాజిక ఆవశ్యకతలను గుర్తించి, ప్రతి ఒక్క వ్యక్తినీ, సంఘాన్ని పరిగణలోకి తీసుకుంటూ, ఎవరికీ ఇబ్బంది కల్గని రీతిలో నిజమైన ప్రతిబింబ సాహిత్య పత్రికగా **దర్పణం** చిరకాలం వర్ధిల్లాలనీ మనస్ఫూర్తిగా కోరుతున్నాను. కవితలు, వ్యాసాలు చక్కగా విషయ పరిజ్ఞాన అంశాలుగా ఉంటున్నందుకు అభినందనలు..

– మచ్చ ప్రభాకర్

### అభినందనలు...

కొత్త హంగులతో మీరు తీసుకొస్తున్న **దర్పణం** నాకు రెగ్యులర్ గా అందుతుంది. చాలా బాగుంది. పాత తరం కరపత్రాల మాదిరి కాకుండా, పూర్తి స్థాయి మాస పత్రికలా ఉంటుంది. ఈ రకంగా దర్పణాన్ని తీసుకొస్తున్నందుకు సంపాదక వర్గానికి ధన్యవాదాలు మరియు అభినందనలు..

– ఎస్. ఎన్. సూర్యనారాయణ, మైసూర్.

### హేట్సాప్...

గత నాలుగు మాసాలుగా దర్పణాన్ని అందుకుంటున్నాను. ముందు ఆశ్చర్యంగానూ, ఆపై ఆనందంగానూ ప్రస్తుతం తప్పని సరిగా దర్పణాన్ని చదవాలనిపించే స్థాయిలో ఉంది. ఎంతో కృషితో దర్పణాన్ని తీసుకొస్తున్న సంపాదక వర్గానికీ, మహాసభ కార్యవర్గానికి అభినందనలు తెల్పుతున్నాను. ఈ మధ్య కాలంలో మీరు నిర్వహిస్తున్న కార్యక్రమాలు చూసి ఒకే ఒక్క మాట చెప్పాలనుకుంటున్నాను... హేట్సాప్...!

– వాసాల కిషన్

### దర్పణం కావాలి

అన్నమయ్య ఆరునూర్ల జన్మదిన వేడుకలో భాగంగా మన మహాసభ మహిళా సభ్యులు అన్నమయ్య సంకీర్తనలను గానం చేసి అందర్ని తిరుమలేశుని సన్నిధికి తిన్నగా తీసుకెళ్ళారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించి ఆంధ్ర మహాసభ తెలుగు వారి సంస్కృతికి దర్పణం కావాలి.

– వి. శ్యామ్ ప్రసాద్

### ఎండమావులే...

"ముంబయిలో తెలుగువారి ఐక్యత ఎండమావులేనా"అనే ఆవేదనభరితమైన మీ వ్యాసం చదివాను. మీరు వ్రాసింది అక్షర నగ్న సత్యం. పది చైనా 'భూకంపాలు' సంభవించుగాక, ఇంకో పది 'సునామీలు' రావొచ్చు కాక, బ్రహ్మంగారు చెప్పినవి నిజం అన్నీ కావొచ్చు కాక, కానీ తెలుగు వారి ఐక్యత మీరన్నట్లు నిజమైన ఎండమావులే..!

– డా॥ తాటి నరహరి

### మనవి

**ముంబై నిర్మాతలైన తెలుగు వారు ప్రస్తుతం రాజకీయంగా ఉన్న స్థాయికి విచలితుడనై రాసిన "ముంబై తెలుగు వారి ఐక్యత ఎండమావులేనా..?" అన్న వ్యాసానికి అనూహ్య స్పందన లభించడం, ముంబై తెలుగు వారిలో ఐక్యత పట్ల గల ఆకాంక్షకు నిదర్శనం. ఈ వ్యాసం సంచలనాత్మకమైంది. భివండి నుండి గోవండి దాకా, పన్వేల్ నుండి కొలాబ దాకా కల తెలుగు సంఘాలూ ఎంతో ఆవేదనతో వ్యాసం పట్ల స్పందించారు. తెలుగు వారి ఐక్యతను ఆకాంక్షించారు. ఒకరిద్దరికి ఈ వ్యాసం నచ్చకపోయినా.. దర్పణం చదివిన వారందరిలో ఎంతో కొంత కదలికను తెచ్చినందుకు వ్యాసకర్తగా, నాకెంతో సంతోషంగా ఉంది. ఈ అవకాశం ఇచ్చిన ఆంధ్ర మహాసభ అధ్యక్షులు సిద్దారెడ్డి, కార్యదర్శి సహాదేవ్ ముఖ్యంగా మట్టి జనార్దన్ కు సమస్త కార్యవర్గానికి నా కృతజ్ఞతలు. ఈ వ్యాసం రాయడం వ్యక్తిగతంగా ఎవరినీ కూడా కించపరచాలని కాదని మనవి చేస్తున్నాను.**

– సంగెవేని రవీంద్ర

# జరిగిన కార్యక్రమాల దర్పణం

**తేది 4/5/2008 ఆదివారము సా॥ 7.00 గం॥లకు.**

ఎండ తాపానికి చీకాకు పడే శరీరానికి, కాసేపు గిలిగింతలతో హాయిని గొలిపేందుకు, ఆంధ్ర మహాసభ అడిటోరియంలో 'కృష్ణ' సినిమా ప్రదర్శన జరిగింది. డైనమిక్ స్టార్ రవితేజ మరియు శృంగారాభినేత్రి త్రిష నటించిన ఈ సినిమా రసికుల్ని అలరించింది. అటు యువతరానికి ఇటు కుటుంబం మొత్తానికి నచ్చిన ఈ సినిమా మంచి అనుభూతిని మిగిల్చిందని ప్రేక్షకులు అభిప్రాయ పడ్డారు.


**తేది 10/5/2008 శనివారము ఉ॥ 8.00 గం॥ల నుండి సా॥ 4.00 గంటల వరకు... మహిళా శాఖ అధ్వర్యంలో... మధుమేహ, నేత్ర ఉచిత ఆరోగ్య శిబిరము...**

ADITYA JYOT EYE HOSPITAL
ADITYA JYOT EYE HOSPITAL PVT.LTD.

ఆదిత్యజ్యోత్ ఐ హస్పిటల్ (వడాల) మరియు డా॥ పి.ఎస్. వాజీ గారి నిదాన్ డయాగ్నొస్టిక్ సెంటర్ వారి సౌజన్యంతో మహిళా శాఖ అధ్వర్యంలో, ఆంధ్ర మహాసభ ప్రాంగణంలో, మధుమేహ, మరియు నేత్రవ్యాధులకు సంబంధించిన నిర్ధారణకై ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. డా॥ సుందరన్ మరియు బృందం వారు ఆధునిక సాంకేతిక పరికరాలతో నిర్వహించిన ఈ ఆరోగ్య శిబిరంలో శతాధిక, సభ్యులు పరీక్షలు గావించుకున్నారు. మధుమేహ వ్యాధి నిర్ధారణ భోజనానికి ముందు మరియు భోజనం తర్వాత నిర్వహించే పరీక్షలపై ఆదారపడియుంటుంది గనక, శిబిరంలో పాల్గొన్న వారికి ఆంధ్ర మహా సభ భోజనం కూడా ఏర్పరిచారు. ఈ శిబిరంలో



పరీక్షలు జరుపుతున్న వైద్యురాలు ...




డా॥ సుందర్‌ను సన్మానిస్తున్న మహిళా శాఖ అధ్యక్షురాలు శ్రీమతి కమల కుమారి

మహిళాశాఖ అధ్యక్షురాలు శ్రీమతి టి. కమలా కమారి, కార్యదర్శి వాణీరావు, పి.ఆర్.వో. బెహరా లలితా తోపాటు మహాసభ ప్రధాన కార్యదర్శి భోగ సహదేవ్, ఉపాధ్యక్షులు భాస్కర్ రెడ్డి, నడిమెట్ల యెల్లప్ప, సభ్యులు గట్టు నర్సయ్య, అనుమల్ల రమేశ్, దాస చంద్రకాంత్, యెలిగేటి రాజ్‌కుమార్, సంగెవేని రవీంద్ర తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానంతరం ప్రధాన కార్యదర్శి భోగ సహదేవ్, వైద్య బృందాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం సంపన్నం కావడానికి విశేషంగా కృషి చేసిన శ్రీమతి ప్రభా రావు గార్కి ప్రత్యేక కృతజ్ఞతలు అందచేసారు.

**తేది 19/5/2008, సోమవారము ఉ॥ 8.30 గం॥ల నుండి రాత్రి 8.00 గ॥ల వరకు, అన్నమయ్య కల్చరల్ సెంటర్ సౌజన్యంతో**

అన్నమాచార్య కల్చరల్ సెంటర్ అధ్వర్యంలో, ఆంధ్ర మహా సభ సౌజన్యంతో, మహా సభ అడిటోరియంలో వాగ్గేయకారుడు అన్నమయ్య 600 వ జయంత్యోత్సవాలు ఘనంగా జరిగాయి.

ఉదయం 8.30 గంటలకు మహాసభ అధ్యక్షులు మూల సిద్ధారెడ్డి ద్వారా జ్యోతిప్రజ్వలానంతరం రాత్రిదాకా రసవత్తరంగా కార్యక్రమాలు జరిగాయి.

నగర సంకీర్తనానంతరం ఉదయం 9.00 గంటలకు సప్తగిరి సంకీర్తన గోష్ఠిగానం, ఆ తర్వాత అన్నమయ్య అష్టోత్తర శత(108) సంకీర్తనలు ఆలాపించారు. సాంప్రదాయ వస్త్రాలంకరణతో మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. శ్రోతలకు పరమాన్నం. పెరుగన్నం, పులిహోర తో చక్కటి భోజనం వడ్డించారు.

→




అన్నమయ్య కీర్తనాలాపన గావిస్తున్న గాయకులు...

తెలుగు సాహిత్య సమితి అధ్యక్షులు శ్రీ కృష్ణ, టి. మోహన్ రావు, అన్నమయ్య కల్చరల్ సెంటర్ నిర్వాహకులు, త్యాగరాజ్, పద్మా త్యాగరాజ్, సరళారావు తదితరులతోపాటు మహాసభ ప్రధాన కార్యదర్శి భోగ సహదేవ్ , ఉపాధ్యక్షుల పరిపాలన శాఖ మట్టి జనార్దన్, ఉపాధ్యక్షులు కె భాస్కర్ రెడ్డి, సభ్యులు సోమల్ రాజేశ్వర్ రావు, సంగెవేని రవీంద్ర, బింగి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

"అన్నమయ్య జయంత్యోత్సవాలను ఆంధ్ర మహా సభలో జరుపుకోవడం మంచి అవకాశంగా భావిస్తున్నామనీ, మున్ముందు యిలాంటి జాతిరత్నాలకు, సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామనీ" మహా సభ అధ్యక్షుడు మూల సిద్ధారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శాస్త్రీయ సంగీత నేపథ్యంలో జరిగిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి భారీగా జనం రావడం విశేషం.

**తేది 21/5/2008, బుధవారము సా॥ 7.00 గం॥లకు**
**ఆం. ప్ర. శాసన మండలి చైర్‌మెన్ డా॥ ఎ. చక్రపాణికి ఘన సన్మానం.**

**శా**సన మండలి చైర్మెన్ డా॥ ఎ. చక్రపాణి ముంబయికి విచ్చేసి, మహా సభ సందర్శనకు వచ్చిన సందర్భంగా ఆయనకు మహా సభ ప్రాంగణంలో ఘన సన్మానం జరిగింది.

దూర ప్రాంతల్నుండి కూడా ఎందరో పురప్రముఖులు విచ్చేసిన ఈ సభావేదికపై డా॥చక్రపాణి అధ్యక్షులు మూల సిద్ధారెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మెన్ బిహెచ్. రామమూర్తి, మహిళాశాఖ అధ్యక్షురాలు కమలాకుమారి, పరిపాలన శాఖ ఉపాధ్యక్షులు మట్టి జనార్దన్ ఆసీనులయ్యారు.

మహా సభ పరిచయాన్ని రామ్మూర్తి చేయగా, ముఖ్య అతిథి పరిచయం సిద్ధారెడ్డి చేశారు. చక్రపాణి వ్యక్తిత్వాన్ని గురించి మట్టి జనార్దన్, కొత్తపెల్లి రమేశ్‌బాబు, ఎ. మల్లికార్జున రెడ్డి, సంగెవేని రవీంద్ర, మచ్చ ప్రభాకర్, రాము (జానీఫీవర్) తదితరులు ప్రసంగించారు. చక్రపాణి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి రాష్ట్రేతరుల కోసం ప్రత్యేక సభాసంఘం ఏర్పాటు చేసేందుకు ఒప్పుకున్నారనీ, ఆంధ్ర మహాసభ వారు ఎంతో చక్కటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారనీ మెచ్చుకొంటూ పాత జ్ఞాపకాల్ని నెమరు వేసుకున్నారు. మాజీ అధ్యక్షులు రమేశ్‌బాబును, ప్రస్తుత అధ్యక్షుడు సిద్ధారెడ్డి ని చక్రపాణి గారు ఎంతో ఆత్మీయంగా సన్మానించారు.



డా॥ చక్రపాణిని సన్మానిస్తున్న సిద్ధారెడ్డి

వాసాల కిషన్, బండి నారాయణరెడ్డి, రమేశ్ బాబులు చక్రపాణిని ప్రత్యేకంగా సన్మానించారు.

మట్టి జనార్దన్ ఎంతో చక్కగా నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమానికి సాంస్కృతిక శాఖ ఉపాధ్యక్షులు కె. బాస్కర్ రెడ్డి వందన సమర్పణ చేశారు.

ట్రస్టి తాటికొండ భూమేశ్వర్, డా॥ వీరబత్తిని చంద్రశేఖర్, శ్రీమతి బెహరా లలిత తదితరులు పాల్గొన్నారు. చక్రపాణి తాను రచించిన రెండు పుస్తకాలను మహా సభ గ్రంథాలయానికి బహుమతిగా యిచ్చారు.

**తేది 24/5/2008, శనివారము సా॥ 6.00 గం॥**
**డా॥ గిరిజా శేషమాంబ విశేష భక్తి సంగీత విభావరి.**

**శా**స్త్రీయ సంగీతానికి శ్రోతలు కరవయ్యారన్నది నిజం కాదనీ, శాస్త్రీయ సంగీతం వీనుల విందుగా చేసినట్లయితే మానసిక, శారీరక ప్రశాంతతకు దోహదపడుతుందని ప్రముఖ గాయని, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డు గ్రహీత డా॥ గిరిజా శేషమాంబ అన్నారు. ఆంధ్ర మహాసభ సౌజన్యంతో గిరిజా శేషమాంబ

→



డా॥ గిరిజా శేషమాంబను సన్మానిస్తున్న సిద్ధారెడ్డి , సహదేవ్ మరియు కమలా కుమారి.



విశేష భక్తి సంగీత శిక్షణ పొందిన వారిని సన్మానిస్తున్న సిద్ధారెడ్డి.

నేతృత్వంలో శనివారం రాత్రి ముంబయి ఆంధ్ర మహాసభ ఆవరణలో జరిగిన భక్తి సంగీత లహరి ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకుంది. శేషమాంబను మహాసభ అధ్యక్షుడు మూల సిద్ధారెడ్డి, ప్రధాన కార్యదర్శి భోగ సహదేవ్ సన్మానించారు. మహిళలకోసం ప్రత్యేకంగా నిర్వహించిన శాస్త్రీయ భక్తి సంగీత శిక్షణ కార్యక్రమాలు ముగిసిన సందర్భంగా, వారు ప్రదర్శించిన కార్యక్రమం సభికుల్ని అబ్బురపరిచింది. "చాలా తక్కువ వ్యవధిలో గిరిజా శేషమాంబ చక్కని శిక్షణ ఇచ్చారని, 75 వసంతాలు పూర్తిచేసుకున్న మహాసభలో 75 మందికి శిక్షణ ఇప్పించి ప్రదర్శించాలని ఉందని" అధ్యక్షుడు మూల సిద్ధారెడ్డి అన్నారు. ప్రధాన కార్యదర్శి భోగ సహదేవ్ మాట్లాడుతూ గిరిజ శేషమాంబ కృషిని కొనియాడారు. అనంతరం మహాసభ తరపున గిరిజా శేషమాంబను, శిక్షణ పొందిన మహిళలను ఘనంగా సన్మానించారు. ఓ.సుబ్రహ్మణ్యం నిర్వహించిన ఈ సభలో దర్మకర్తల మండలి అధ్యక్షులు బి హెచ్ రామమూర్తి, మహిళా శాఖ అధ్యక్షురాలు కమల కుమారి, పరిపాలన శాఖ ఉపాధ్యక్షులు మట్టి జనార్దన్, కార్యనిర్వాహక సభ్యులు అప్పారి సత్యనారాయణ, ఎలిగేటి రాజ్‌కుమార్, సోమల్ రాజేశ్వర్ రావు, సంగెవేని రవీంద్ర తదితరులు పాల్గొన్నారు. సంయుక్త కార్యదర్శి నడిమెట్ల యెల్లప్ప వందన సమర్పణ చేశారు.

**తేది 25/5/2008, ఆదివారము సా॥ 6.00 గం॥**
**మహాకవి శ్రీ శ్రీ సంస్మరణ సభ, ముంబయి తెలుగు రచయితల పుస్తకావిష్కరణ...**

"**మ**హిళలను ఆదిశక్తి, పరాశక్తి, గృహలక్ష్మి, వగైరావగైరా అతిశయోక్తులతో పొగడడం, తమ ఆధిక్యతను నిలుపుకునేందుకు పురుషులు చేసే ఒక ప్రయత్నం మాత్రమే. విశ్వశ్రమశక్తిలో సగం, విశ్వసంపదార్జనలో సగం అయిన మహిళలకు తనవంతు వాటా దక్కకపోవడం శోచనీయం" అని వాక్కాణించారు ప్రముఖ మహిళావాద కవయిత్రి ఘంటశాల నిర్మల.

ఆంధ్ర మహాసభలో "శ్రీ శ్రీ సంస్మరణ సభ" మరియు " ముంబయి తెలుగు రచయితల పుస్తకావిష్కరణ" కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ "తలవంచుకొని రాయడం, తలెత్తుకొని సమాజాన్ని ప్రశ్నించడం నా పని" అని ప్రకటించారు.

75 సం॥రాల మహాసభ చరిత్రలో యిలా వివిధ వర్గాలకు, వివిధ వాదాలకు చెందిన ముగ్గురు రచయితల పుస్తకాలు ఒకే



ఘంటశాల నిర్మలను సన్మానిస్తున్న సిద్ధారెడ్డి, సహదేవ్ మరియు తురగా జయశ్యామల

రోజున, ఆవిష్కరించడం ప్రప్రథమమేగాకుండా చరిత్రాత్మకం.

"ఈ సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ తెలుగు భాషకు సేవ చేస్తామనీ" ప్రధాన కార్యదర్శి భోగ సహదేవ్ అన్నారు. తురగా జయశ్యామల రచించిన కథా సంపుటి "శంఖారావం", అంబల్ల జనార్దన్ రచించిన నానీలు "ముంబయి ముత్యాలు" , మచ్చ ప్రభాకర్

→



పుస్తకావిష్కరణ కార్యక్రమము.

రచించిన కవితా సంపుటి "నడక" ను ఘంటశాల నిర్మల ఆవిష్కరించారు.

అధ్యక్షుడు మూల సిద్ధారెడ్డి మాట్లాడుతూ, "ఆంధ్ర మహాసభ మౌళిక సిద్ధాంతాలకనుగుణంగా తెలుగు భాషా,



ప్రసంగిస్తున్న ఘంటశాల నిర్మల.

సాహితీ, కళా సంస్కృతులను కాపాడి, పెంపొందించేందుకు మా వంతు కృషి చేస్తామనీ, మున్ముందు యద్దనపూడి, రావూరి భరద్వాజ లాంటి ప్రముఖులను ఆహ్వానించే ఉద్దేశం ఉన్నట్లు" తెల్పారు.

జయశ్యామల పుస్తకాన్ని సమీక్షించిన పోలాప్రగడ రాజ్య లక్ష్మి మాట్లాడుతూ, సాహిత్యం, సంగీతం జాతి ఔన్నత్యానికి, అభ్యున్నతికి మూలసూత్రాలనీ" అన్నారు.

మచ్చ ప్రభాకర్, అంబల్ల జనార్దన్ పుస్తకాన్ని సంగెవేని రవీంద్ర సమీక్షించారు. మహాకవి శ్రీ శ్రీ గురించి, అతడి సాహిత్యం గురించి మహా సభ మాజీ కార్యదర్శి ఎ. మల్లికార్జున రెడ్డి, సాంపుతి సురేంద్రనాథ్, ఎ.వి. అనంతరాం తదితరుల ప్రసంగాలు సభను ఆకట్టుకొన్నాయి.

సీత, గట్టు నర్సయ్య, సోమల్ రాజేశ్వర్ రావు, భోగ సహదేవ్ పాడిన పాటలను సభికులు మెచ్చుకున్నారు. ఘంటశాల నిర్మల సుదీర్ఘ ఉపన్యాసం, చదివిన కవితలు, ముగ్గురి పుస్తకాల సమీక్ష సభను కట్టివేసింది. రచయితలు తమ స్పందనతో పాటూ శ్రీ శ్రీ కి నివాళులర్పించారు. మట్టి జనార్దన్, కె. భాస్కర్ రెడ్డి, నడిమెట్ల యెల్లప్ప, అప్పారి సత్యనారాయణ, ఎ.వి. రావు, రంగరాజు, గంగాధర్ రెడ్డి, యెల్ది సుదర్శన్, భోగ సత్యపాల్, వేముల శివాజి, సిరిపురం రాజేశం, గుర్రపు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

మహాసభ వారు ఘంటశాల నిర్మలను, రచయితలను ఘనంగా సన్మానించారు.




ముఖ్యమంత్రి నుండి కాళిదాస్ అవార్డు అందుకుంటున్న సంగెవేని రవీంద్ర.

మహాకవి కాళిదాస్ పురస్కార గ్రహీత సంగెవేని రవీంద్రను కూడా సన్మానించారు. ఉపాధ్యక్షులు డా॥ విజయ సారథి నిర్వహించిన ఈ సభకు ప్రధాన కార్యదర్శి భోగ సహదేవ్ వందన సమర్పణ చేశారు.

✤ ✤ ✤

## అభినందనలు..



ఆంధ్ర మహాసభ జీవిత సభ్యులు

**"సి.రాములు గార్కి"**

**The Institute of Chartered Accountants of India** వారి ప్రతిష్ఠాత్మకమైన, **C.A Professional Manager Award** లభించింది. ఈ అవార్డును వారికి సహాయక గృహ మంత్రిత్వ శాఖమంత్రి శ్రీప్రకాశ్ జైస్వాల్ అందించారు. వారికి **ఆంధ్ర మహాసభ** తరపున హార్దిక అభినందనలు.

## ఓసారి...


**ఓ**సారి నేను నా భార్య, రెండు సంవత్సరాల మా అబ్బాయి హైదరాబాదు నుండి మా ఊరికి మోటారు బైక్ పై తిరిగి వస్తున్నాం. రాత్రి 9.00 గంIIల కావస్తుంది. ఇప్పట్లా అప్పుడు వాహనాల రద్దీ ఉండేది కాదు. చిమ్మచీకటి. చుట్టూ అరణ్యం... రోడ్డుప్రక్కన తాటి చెట్లు భయంకరంగా కనిపిస్తున్నాయి. నేను నా భార్య ఎవరి ఆలోచన్లో వారు నిశ్శబ్దంగా ఉన్నాం. గుండెల్లో ఏదో దడ... చిన్నప్పుడు మా అమ్మమ్మ తాతయ్యలు చెప్పిన దయ్యం కథలు కళ్ళముందు మెదిలాయి.

అకస్మాత్తుగా, ఎదురుగా ఉన్నా తాటి చెట్లపై చిటపట శబ్దంతో నిప్పురవ్వలు ఎగురుతూ కనిపించాయి. వర్షం కురిసినట్లు నిప్పులు రాలడం మొదలెట్టాయి. భయంతో గుండె ఆగినంత పనై బండి వేగాన్ని పెంచాను. మా చంటోడి ధ్యాసలో ఉన్న మా ఆవిడ ఇవేవి గమనించకుండా "బండి అంత వేగంగా నడపొద్దని చెబుతోంది. అయినా, వినకుండా యమస్పీడుగా వచ్చి ఎట్లాగో ఇల్లుచేరి, బతుకు జీవుడా అనుకున్నాను.

కానీ, ఆ రాత్రంతా జ్వరంతో వణికిపోయాను. ఉదయం మా అన్న కొడుకుతో కలిసి అక్కడ అసలేముందో అని చూసేందుకు వెళ్ళాం. చూసింతర్వాత సిగ్గనిపించింది. రైతులు కల్లాలకై గడ్డి కాల్చారు. అది పూర్తిగా చల్లారకుండా, గాలికి ఎగిరి, తాటి చెట్లపై పడి కిందకు రాలడం జరిగింది. ఏదో ఉందని ఉహించుకొని భయపడినందుకు గట్టిగా నవ్వుకున్నాం.

**చూసిన వన్ని నిజాలు కావన్న విషయం అప్పుడు తెల్సింది నాకు.**

**- మత్తి జనార్దన్**
**(ఉపాధ్యక్షులు, పరిపాలన శాఖా)**




# బాల దర్పణం (చిట్టి పొట్టి పద్యాలు)

## చెమ్మ చెక్క

**అమ్మా! చూడు**
**నల్లని నీడ**
**నడిచొస్తుంది ..!**
**నేనెటు వెళితే**
**అటు వస్తుంది**
**నే కూర్చుంటే**
**కూర్చుంటుంది**
**నీడా నాకు**
**తోడుంటుంది**
**ఇంట్లోకెళితే**
**రానంటుంది.**



## తమాషా లెక్కలు

***15873 x 7 = 111 111***
***15873 x 14 = 222 222***
***15873 x 21 = 333 333***
***15873 x 28 = 444 444***
***15873 x 35 = 555 555***
***15873 x 42 = 666 666***
***15873 x 49 = 777 777***
***15873 x 56 = 888 888***
***15873 x 63 = 999 999***




Contact : 9322676343
Resi. : 64169134

# Shree Ganesh Enterprises

***Real Estate Consultant***

Dealing in : Sale, Purchase, Rental & Personal Loan

**ఆఫీస్‌లు, ఫ్లాట్స్, బంగళాలు అద్దెకు గానీ, కొనుగోలుకు గానీ, అమ్మకానికి గానీ, ఇటు వాషి నుండి పన్వేల్ వరకు, అటు డోంబివలి వరకు మమ్మల్ని సంప్రదించండి..!**



Kishan G. Vasala




Advt.

Shop : PMGP Colony Bldg. No.10, Shop No.6, Mankhurd (W), Mumbai -43.

Resi. : Plot 12/0/5, Baiganwadi, Govandi, Mumbai - 43.

# సంస్మరణ

**రాయప్రోలు సుబ్బారావు**



**"ఏ దేశమేగిన ఎందుకాలిడిన**
**ఏ పీఠమెక్కినా, ఎవ్వరేమనిన**
**పొగడరా నీ తల్లి భూమి భారతిని,**
**నిలుపరా నీ జాతి నిండు గౌరవము"**

అంటూ దేశభక్తిని, రాష్ట్రాభిమానాన్ని ప్రబోధించిన భావకవితా పితామహుడు రాయప్రోలు సుబ్బారావు గురించి తెలియని వారుండరు. రాయప్రోలు సుబ్బారావు గారు 1892 మార్చి 17వ తేదిన గుంటూరు జిల్లాలోని గార్లపాడు గ్రామంలో జన్మించారు. పువ్వుపుట్టగానే పరిమళించినట్టు ఆయన 15,16 ఏళ్ళ వయస్సులోనే అనేక కవితలు, పద్యాలు రాయడం ప్రారంభించారు.

రఘుపతి వెంకటరత్నం నాయుడుగారి ప్రోత్సాహంతో హైస్కూలు విద్య పూర్తి అవగానే హైదరాబాద్‌లో శ్రీ కొమర్రాజు లక్ష్మణరావు ప్రారంభించిన ఆంధ్ర విజ్ఞాన సర్వస్వం రూపొందించడంలో సహాయ సంపాదకుడుగా చేరారు. ఆ తరువాత, ఆ రోజులలో ఎంతో ప్రాచుర్యం పొందిన విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ రచించిన గీతాంజలి పద్య కావ్యాన్ని ఎన్నోసార్లు ఇష్టంగా చదివి, ఎంతగానో ప్రభావితులయ్యారు. రవీంద్రుని శాంతినికేతనంలో కొన్నాళ్ళు గడపాలని కోరుకుని, రవీంద్రుని అనుమతి పొందారు.

1915 నుంచి 1918 వరకూ శాంతినికేతనంలో ఉండి పేరుగాంచిన కవుల, పండితుల సాహిత్యాన్ని బాగా అధ్యయనం చేశారు. తరువాత కాశీ వెళ్ళి ఒక సంవత్సరం పాటు సంస్కృత పండితుల వద్ద పలు విధాల శాస్త్రాలను అధ్యయనం చేశారు.

1920 ప్రాంతంలో విజయవాడలో నివాసం ఉండి సాహిత్య సేవ ఆరంభించారు. ఆశు కవిత్వం, అవధానం ప్రక్రియలలో ప్రదర్శనలు ఇచ్చారు. ఆ తరువాత 38 సంవత్సరాల పాటు మన రాష్ట్రంలో అనేక విద్యా సంస్థలలో తెలుగు శాఖలలో వివిధ పదవులు చేపట్టారు, విద్యా రంగానికి సేవచేశారు.

వరంగల్‌లో కళాశాల ప్రిన్సిపాల్‌గా, తిరుపతి వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో తెలుగు శాఖాధిపతిగా విశేష అనుభవం గడించారు. 1959 లో సికింద్రాబాద్‌లోని మారేడుపల్లిలో స్థిరపడ్డారు. రాయప్రోలు వారు తెలుగు సాహిత్యంలో ఒక కొత్త అధ్యాయాన్నే సృష్టించారు. తృణకంకణం, స్నేహలతాదేవి, ఆంధ్రావళి, మాధురీ దర్శనం వంటి కావ్య సంపుటాలు రచించారు. శంకరాచార్యుల వారి భజగోవిందం, సౌందర్యలహరి, సంస్కృత శ్లోక కావ్యాలను తెలుగులోకి అనువదించారు.

వాల్మీకి రామాయణం, సుందరకాండలను అత్యంత సుందరతర గేయాలుగా వ్రాశారు. ప్రఖ్యాత ఆంగ్ల కవుల రచనలను తెలుగులో పద్య కావ్యాలుగా రూపొందించారు. ఉమర్ ఖయ్యాం పారశీక రుబాయిలను ఫిట్‌జెరాల్డ్ ఆంగ్లంలోకి అనువదించగా, రాయప్రోలువారు దానిని తెలుగు భాషలోకి అనువాదం చేశారు. 'మధు కలశంగా' ప్రచురించారు. 'జడ కుచ్చులు' ఖండకావ్యం తెలుగు సాహితీ అభిమానులందరికి అత్యంత ప్రియమైనది.

1965లో ఆయన రచించిన 'మిశ్రమంజరి'కి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. తెలుగు భాషలోని సౌకుమార్యాన్ని, భావ గాంభీర్యాన్ని, తెలుగువారి ప్రభావాన్ని తీయని పదాలతో గానం చేసిన గొప్ప కవి రాయప్రోలు.

తెలుగు భాషకు భావకవిత్వపు తళుకులు అద్ది, రాయప్రోలు వారు 1984 జూన్ 30న సికింద్రాబాద్‌లో తిరిగి రాని భావజగద్విహారాలకు వెళ్ళిపోయారు.

✤ ✤ ✤


## మరాఠీ నేర్చుకుందాం...

"तुम्ही कधी आलात ?" 1) తుమీ కధీ ఆలాత్?
2) మీరు ఎప్పుడు వచ్చారు?

"शेतकरी शेतात शेती करतो" 1) శేత్‌కరీ శేతాత్ శేతి కర్‌తో
2) రైతు పొలాల్లో పొలం పని చేయుచున్నాడు.

"सिंह गुहेत शिरला" 1) సింహ గుహేత్ శిర్‌లా
2) పులి గుహలో ప్రవేశించింది.

"मास्तराने काय शिकवले ?" 1) మాస్తరానే కాయ్ విచార్‌లే?
2) ఉపాధ్యాయుడు ఏమి అడిగాడు?



# నవ్వుతూ బతకాలిరా.. తమ్ముడూ..

## ఇప్పుడు ఒక చిన్న బ్రేక్

కథ

**- యర్రంశెట్టి శాయి.**

టి.వి. ఆన్ చేయడం పాపం - వ్యాపార ప్రకటనలు ఈగల్లా, కందిరీగల్లా మనల్ని ముసురుకుంటాయ్.

వాటి నుంచి రక్షించుకోవడానికి మనం వెర్రి వాళ్ళలాగా రిమోట్ పట్టుకొని ఛానెల్స్ మార్చేస్తుంటాము. కానీ అన్ని ఛానల్స్‌లోనూ యాడ్స్ మనల్ని చిత్రవధ చేస్తూ ఎదురవుతాయ్.

అలాగే రేడియో! టి.వి దృశ్యనరకమయితే రేడియో శ్రవణనరకం ! న్యూస్ పేపర్స్ సరేసరి. మొదటిపేజిలో సగం వ్యాపార ప్రకటనలే - దాని కింద హెడ్‌లైన్ ఉంటుంది. వ్యాపార ప్రకటనల మధ్యలో అక్కడక్కడ న్యూస్ కనబడుతుంటుంది.

ఇంకొద్ది రోజులు పోతే మిగతా అన్ని వ్యాపారల్లాగానే హాస్పిటల్స్ కూడా పెద్ద ఎత్తున వ్యాపార ప్రకటనలతో మన మీద దాడికి దిగుతాయ్. ఎందుకంటే రాన్రాను హాస్పిటల్స్ ఎక్కువయి పోటీ పెరిగిపోతుంది. పోటీ ఎక్కువయినప్పుడు యాడ్స్ తప్పదు మరి.

సడెన్‌గా మనం చూస్తున్న టి.వి. సీరియల్ మధ్యలో చిరంజీవి కనబడొచ్చు. "ఇదేంటి టి.వి. సీరియల్లో చిరంజీవి ఉన్నాడు" అని మనం ఆశ్చర్యపోతుంటే అప్పుడు చిరంజీవి మాట్లాడుతూ, హాస్పిటల్లో ఉన్న ఆపరేషన్ రూమ్ - అందులో అత్యంత ఆధునిక మిషన్లు, మనకి చూపిస్తాడు.

"ఆరు నెలల కొకసారి నా ఆరోగ్యాన్ని ఈ అందాల బృందావనం హాస్పిటల్లోని లేటెస్ట్ మెడికల్ ఎక్విప్‌మెంట్ ద్వారా - అన్ని విధాలా - పర్‌ఫెక్ట్‌గా ఉందన్న విషయం ధృవపరుచుకుంటాను. ఇక్కడ డాక్టర్లు, సిబ్బంది అందరూ మన కుటుంబ సభ్యుల్లా మసులుతూంటే మనకి హాస్పిటల్ వదిలి ఇంటికి వెళ్ళాలనిపించదు.

ఇంత అద్భుతమయిన ఈ హాస్పిటల్లో వివిధ రకాల టెస్ట్‌లకయ్యే ఖర్చు కూడా చాలా తక్కువ! ఇంకా ఆలస్యం ఎందుకు ? రేపే అందాల బృందావనం హాస్పిటల్లో చేరి రెండు రోజులు ఇన్ పేషెంట్‌గా ఉండి సర్వసుఖాలూ అనుభవిస్తూ టెస్ట్‌లు, ట్రీట్‌మెంట్‌లు చేయించుకొండి !"

వెంటనే సానియ మీర్జా స్క్రీన్ మీదకొస్తుంది.

టెన్నిస్‌లో ఆటలో ఎప్పుడెలాంటి గాయాలు తగులుతాయే, ఎప్పుడే మూమెంట్ వల్ల శరీర భాగాలు బెణుకుతాయో, ఎప్పుడే నొప్పి పట్టుకుంటుందో ఎవరూ చెప్పలేరు. కానీ, ఏ ప్రాబ్లెమ్ వచ్చినా నేను ఈ 'మహా ఫ్రెష్' హాస్పిటల్లోనే ట్రీట్‌మెంట్ తీసుకుంటాను. ఎందుకంటే ఇక్కడొక్క చోటే ఎక్స్‌పర్ట్ స్పెషలిస్ట్ డాక్టర్స్ ఉన్నారు. నిమిషాల్లో మనకు ఉపశమనం కలిగించే వైద్యం వారొక్కరే చేయగలరు.

పైగా చార్జీలు కూడా చాలా లిబరల్ ! మీరు కూడా వెంటనే మహాఫ్రెష్ హాస్పిటల్లోనే చేరండి ! ఒక అద్భుతమైన అనుభూతిని పొందండి! సర్వరోగనివారణకూ మహాఫ్రెష్ హాస్పిటల్‌నే వాడండి. మహా ఫ్రెష్ ఫర్ మహా ఫ్రెష్ పీపుల్."

ఆ యాడ్ అయిపోతుండగానే ఇంకో యాడ్ దాని మీదికొచ్చేస్తుంది.
జయసుధ దేవుడిని ప్రార్థిస్తుంటుంది.

"భగవంతుడా! జీవితంలో నేను కోరుకున్నవన్నీ ఇచ్చావ్! ఇంకొక్క కోరిక తీర్చాల్సిన బాధ్యత కూడా నీదే స్వామీ ! నాకు వృద్ధాప్యంలో ఏ జబ్బు వచ్చిన అమృతానంద హాస్పిటల్లోనే వైద్యం జరిగే వరం ఇవ్వు స్వామీ!
చూడముచ్చటగా ఉండే ఆపరేషన్ థియేటర్, మళ్ళీ మళ్ళీ చేయించుకోవాలనిపించే యాంజియోగ్రాఫీ టెస్టు, ఇంటికంటే సౌకర్యవంతంగా ఉండే ఏ.సి. రూమ్‌లు, చిరునవ్వుతో రోగులందరినీ పలుకరిస్తూ ఆపరేషన్ లైవ్‌లో బయటవున్న బంధువులకోసం రన్నింగ్ కామెంటరీ ఇచ్చే ఎక్స్‌పర్ట్ కామెంటేటర్, ఇంతకంటే భారత స్త్రీ ఇంకేం కోరుకుటుంది స్వామీ"

అనగానే పాట..





"ఆడది కోరుకునే వరాలు రెండే రెండు – చల్లని సంసారం, అమృతానందం హాస్పిటల్"

మీరు కూడా నేడే అమృతానందం హాస్పిటల్లో చేరండి – మీ జన్మ ధన్యం చేసుకొండి !

వెంటనే సచిన్ క్రికెట్ గ్రౌండ్‌లో బ్యాట్ చేస్తుంటాడు.

"హ్యాజ్‌సిక్స్" అని అరుస్తాడు కామెంటేటర్.

కానీ సచిన్‌కి ఆ షాట్ కొట్టేప్పటికి నడుం పట్టేస్తుంది.

"అబ్బా" అంటూ కూలబడిపోతాడు.

"ఎందుకు మీకీచింత? మానస సూపర్ స్పెషాలిటీ ఉండగా మీ చెంత" అంటూ ఓ గొంతు. వెనుకే అతివేగంగా అంబులెన్స్ గ్రౌండ్‌లో కొచ్చేస్తుంది. అందులో నుంచి నలుగురు దూకి, సచిన్‌ని అమాంతం స్ట్రెచర్ మీదకెక్కించి అంబులెన్స్‌ని వేగంగా గ్రాఫిక్స్‌తో నడిపి హాస్పిటల్ చేరుకుంటారు.

అక్కడ ఈ అంబులెన్స్ కోసమే ఎదురుచూస్తున్న పదిమంది సూపర్ స్పెషాలిటీ డాక్టర్లు, మరో పదిమంది నర్సులు సాయంతో సచిన్‌ని ఆపరేషన్ థియేటర్‌లోకి తీసుకెళ్ళిపోయారు.

గ్రౌండ్‌లో జనం అరుస్తుంటారు.

"వుయ్ వాంట్ సచిన్"

వుయ్ వాంట్ సచిన్"

రిఫరీలిద్దరు కంగారు పడుతుంటారు. "సచిన్ రాకపోతే వీళ్ళు గొడవచేసేట్లున్నారు" రెండో రిఫరీ నవ్వుతాడు

"పిచ్చివాడా! సచిన్‌ని తీసుకెళ్ళి వైద్యం చేస్తోంది, భారతదేశంలోనే అతి పెద్దదైన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మానస సూపర్ స్పెషాలిటీ! అతి ఖరీదయిన వైద్యం – అతి (కారు) చౌకధరలకే– అంటుండగానే సచిన్ స్టేడియం పైనుంచి డైరెక్ట్‌గా వికెట్స్ దగ్గరకు హై జంప్ చేస్తాడు. "వుయ్ వాంట్ సిక్సర్" అంటూ జనం అరుపులు, జంప్ చేయడంతోనే బాల్‌ని మళ్లీ సిక్స్ కొడతాడు.

జనమంతా లేచి స్టాండిగ్ ఓవేషన్ !

"థాంక్ యూ సచిన్" అంటూ అరుస్తారు. "నేను మానస సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కి థాంక్స్ చెప్తున్నాను" అంటాడు సచిన్.

యావత్ దేశం మానస సూపర్ స్పెషాలిటీని ఆశ్రయిస్తోంది మరి మీరు ?

ఆఖర్లో ఓ యువకుడొస్తాడు –

ఏంటి ? వంట్లో బావుండలేదా? మీకు తప్పకుండా ఎయిడ్సో, కాన్సరో వచ్చి వుంటుంది.

ఆ రెండింటకీ ఎక్కడా చికిత్స లేదు. మాధవ సేవా హాస్పిటల్లో తప్ప ! మాధవసేవా హాస్పిటల్లో నయం కాని జబ్బేలేదు.

ఎందుకంటే మా దగ్గర ఉన్న డాక్టర్లందరూ మానవసేవే మాధవసేవ అని నమ్మేవాళ్ళు.

ఇదిగో – మా అంకుల్! ఆయనకు ఎనభయ్ ఏళ్ళు. కొంచెం జలుబు చేసిందంతే! – మాధవ సేవ హాస్పిటల్ డాక్టర్లు ఎంతో శ్రమపడి – ఆయనకు ఎనిమిది ఆపరేషన్లు చేసి జలుబుని విజయవంతంగా తగ్గించగలిగారు.

ఇక్కడి డాక్టర్లు చేసే ఆపరేషన్స్‌లో సక్సెస్ శాతం 99.99% ఇది గిన్నిస్ రికార్డ్ !

మా అంకుల్‌కి చేసిన 8 ఆపరేషన్స్ కూడా అద్భుతంగా విజయవంతమయ్యాయి. ఒక్కటి తప్ప! అయితేనేం – ఆయన జలుబుతో మాత్రం పోకుండా కాపాడగలిగారు.

కొంచెం దిగులుగా ఉన్నా మా అంకుల్ తాలూకు కోట్ల ఆస్తికి నేనిప్పుడు వారసుడిని!

అందుకే నేడే మీ ఇంట్లో వృద్దులందరినీ మాధవసేవా హాస్పిటల్స్‌లో చేర్చండి. వారి ఆస్తికి వెంటనే వారసులవ్వండి !

మాధవసేవా హాస్పిటల్స్ ! ఇంటికి దీపం ఇల్లాలే! ఇల్లాలికి దీపం మాధవసేవా హాస్పిటల్స్ !!

రెండు రూములు తీసుకుంటే మూడో రూం ఫ్రీ !

నేడే మాధవసేవలో చేరండి ! !మాధవుడిని చేరండి. !!

✤ ✤ ✤

**నాటకాల్లో నటించాలనుకునే వాళ్ళు సంప్రదించండి...**



**– సోమల్ రాజేశ్వర్ రావు**

**సెల్ నం. 9821655182**

# దర్పణం లో రేపటి కార్యక్రమాలు ...

**తేది : 8 /6/2008, ఆదివారం సా॥ 6.00గ॥ల నుండి**

**ప్ర**పంచం ఎంత మార్పు చెందినా, ఫ్యాషన్లు ఎంత విజృంబించినా, దేశ సంస్కృతిలో పెను మార్పులు పరిణమించినా, ఆధునిక సంగీతం, సాహిత్యం ఎన్ని వెర్రిపోకడలు పోయినా, శాస్త్రీయ సంగీత నృత్య కళాప్రక్రియల గొప్పదనం ఏ మాత్రం తగ్గలేదు. వాటి పట్ల ఉండాల్సిన ఆదరణ మసకేసినట్లు భ్రమ కల్గించినా, వాస్తవానికి ఆత్మీయ ఆనందం కలిగించే ఆ కళలు అజరామరం. ఆంధ్ర మహా సభ, అట్లాంటి కళలను ప్రోత్సాహిస్తుందనడానికి గత 75 సం॥రాల చరిత్రనే సాక్ష్యం పలుకుతుంది.

ఆ మహోన్నత సాంప్రదాయాన్ని కొనసాగించాలనీ, ముంబయి తెలుగు ప్రజలకు గాన, నృత్య కళావిభావరులతో పరమానందం కల్గించాలనే సదుద్దేశంతో సంగీత నృత్య కళల "జుగల్బంధీ" కార్యక్రమం నిర్వహిస్తున్నాం.

"సూర్ సింగార్" వారి 'సింగార్ మణి' అవార్డు గ్రహీత, కళైమణి గురు స్వర్గీయ. టి.కె. మహాలింగం గారి శిష్యురాలు, ఎనిమిది సంవత్సరాల వయసు నుండే "భరత నాట్యం" నేర్చుకొని, వందలాది ప్రదర్శనలు యిచ్చి, ప్రఖ్యాతిగాంచిన సుభాషిణి గిరిధర్ గారు హైద్రాబాద్‌కి చెందిన కళాసాగరం నాట్యోత్సవాల్లో, మహారాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన "వివిధ కళా మహోత్సవాల్లో" తమిళనాడులో "పోంగల్" సందర్భంగా శిల్పారామం మహోత్సవాల్లో, భారత





ప్రభుత్వం ముంబైలో 1989లో ఏర్పాటు చేసిన "అప్నా ఉత్సవ్" లో, భారతీయ విద్యాభవన్ వారి లండన్ సెంటర్లో, వీరు ప్రదర్శించిన నృత్యాలు ఎంతో గొప్ప కీర్తి తెచ్చి పెట్టాయి. మీరాగా, రాధగా, వీరు ప్రదర్శించే హావ భావాలు, ప్రేక్షకుల్ని తన్మయత్వంలో ముంచుతాయి. సుమనోహరంగా సాగే వీరి భరతనాట్య కౌశలం కనుల పండుగగా ఉంటుంది.

వృత్తిరీత్యా వీరు ఉన్నత (సి.ఎ) స్థానంలో కొనసాగుతున్నారు. నాట్యం అంటే వీరికి ప్రాణం. అన్ని భాషల పత్రికలు ఈమె కళా ప్రావీణ్యాన్ని కొనియాడాయి.

**నృత్య ప్రదర్శనానంతరం...**

కర్నాటక సంగీత కచేరి ఉంటుంది.

సంగీత కళానిధి డి.కె. జయరామన్, టి.వి. గోపాల్ కృష్ణన్, మరియు రాఘవాచారి శిష్యురాలైన శోభారమేష్ సంగీత గాత్ర కచేరి జరుగుతుంది.

డిల్లీ, చెన్నై, సింగాపూర్, గుర్‌గావ్ తదితర ఎన్నో ప్రాంతాల్లో కార్యక్రమాలు నిర్వహించిన, శోభ రమేశ్ వి 2002 లో రెండు, 2003 లో రెండు, 2007 లో ఒకటి క్యాసెట్లు కూడా విడుదలయ్యాయి.

ఆల్ ఇండియా రేడియో, చెన్నైలె 'బి' గ్రేడ్ కళాకారిణిగా పనిచేస్తున్న ఈమె, 1989 లో ఆల్ ఇండియా రేడియో వారు నిర్వహించిన పోటీలో రెండవ స్థానంలో నిలిచారు. 'డిస్కవరీ ఆఫ్ ఇండియా' టి.వి. సీరియల్‌లో పాడారు. పాఠశాల స్థాయిలో, కళాశాల స్థాయిలో ఎన్నో అవార్డులు గెలుచుకున్నారు.

ఈ నృత్య సంగీత జంట కార్యక్రమం ఒక విశేష ప్రక్రియగా, ఒక ప్రత్యేక ఆకర్షణతో మీ ముందుకు వస్తుంది. ముంబయి తెలుగు ప్రజల మనోఫలకంపై శాశ్వతంగా ముద్ర వేసుకునేట్లుగా, తీర్చిదిద్దుతున్న ఈ కార్యక్రమానికి మీరంతా విచ్చేసి విజయువంతం చేయాల్సిందిగా మనవి. కార్యక్రమానంతరం అల్పాహార విందు ఉంటుంది.

**తేది : 14 /6/2008, శనివారం ప॥ 3.00గ॥ల నుండి**
**మహిళా శాఖ అధ్వర్యంలో "సందడే సందడి"**


**సె**లవులేని ఉద్యోం గృహిణిది. 365 రోజుల్లో ఎంతో బాధ్యతతో ఆత్మీయాతానురాగాల్ని వెదజల్లుతూ , ఇంటిల్లిపాదిని కంటికి రెప్పలా కాపాడుతూ, మానసిక, శారీరక రుగ్మతలనెదిరిస్తూ, తనవారికై జ్వలిస్తూ, ఇంటికి దీపంగా, కంటికి వెలుగుగా కాంతులీనుతున్న అమ్మ మరియు అమ్మలాంటి మహిళలందరికై ప్రత్యేకంగా నిర్వహిస్తున్న కార్యక్రమం **"సందడే సందడి".**



ఈ ఒక్క రోజు అన్నీ మరిచి హాయిగా గడపాలనే మహిళాశాఖ వారు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గోరింటాకుపోటీ, బజ్జీపకోడీల మజా ఉంటాయి, ఇంకా "తెలుసు కుంటారా" గేమ్ షో ఉంటుంది. పిల్లలూ పెద్దలూ అందరూ పాల్గొన వచ్చును.

ఈ కార్యక్రమంలో పాల్గొనదలిచిన వారు, మహిళా శాఖ అధ్యక్షురాలు శ్రీమతి కమల కుమారి (9820363082) లేక శ్రీమతి సుసర్ల వాణి (9833164862) లను సంప్రదించవచ్చు.

**తేది : 28 /6/2008, శనివారం సా॥ 6.30గ॥లకు**
**"జాన పద కార్యక్రమం"**





వివిధ రకాల కార్యక్రమాలతో అన్ని వర్గాలవారికి ఆనందం కల్గించాలన్నదే ఆంధ్ర మహాసభ లక్ష్యం. నృత్య గాన ప్రక్రియలు ఎన్నో ఉన్నా 'జానపదాల' గొప్పదనం ముందు ఏదీ సాటి రాదు.

పచ్చని పైరు పొలాల పై నుండి అలలు అలలుగా తేలివచ్చే పల్లెపాటల మధురిమలు శిలలనైనా కరిగిస్తాయి. గొర్ల కాపర్లు గొంతెత్తి పాడే పాటలు ఏ సంగీత దర్శకుడి బాణీలకు అందవు – గోధూళి వేళ ఒళ్ళంతా సింగారించుకుని, పొలం నుండి తిరిగొచ్చే భర్తకై ఎదిరిచూస్తూ "గున్ గునాయించు కొనే" పల్లె పడుచు పాటలు అద్భుతమైన శృంగార రసగుళికలు. వలస వెళ్లిన కొడుకుకై తల్లి పాడే ఆత్మీయ పాటలు కళ్ళలో కరుణ సాగరాన్ని ఒలలాడిస్తాయి. ప్రతి పల్లె ఒక సంగీత, గీత కళాకేంద్రం. ఆ పల్లెపాటల పరిమళాల్ని వెదజల్లి, మీ అందిరినీ మైమరిపింపచేసేందుకు "జానపద గాన నృత్య విభావరి ఏర్పాటు చేస్తున్నాం. కాంక్రీటు జంగిల్ లాంటి ముంబయి నగర తెలుగు వారికి పల్లె సొగసులను మరొక్కసారి పరిచయం చేయాలన్న మా సంకల్పానికి మీరంతా సహకరించి ఇంటిల్లిపాది విచ్చేసి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా మనవి.

✤ ✤ ✤

## NEW IDENTITY CARDS




**Please send your latest Photograph with your Date of Birth & Updated Address, Telephone numbers etc. to Mahasabha for New Identity Cards.**

**You can also mail us your suggestions, response, articles, advertisements etc. to**
**bamsdarpanam@yahoo.com**

**ఇడ్లీ గడ్డ పెరుగు ఉప్మా**

**కావల్సిన పదార్థములు :**

| | | |
|---|---|---|
| ఇడ్లీలు | : | 4 |
| నూనే | : | 2 స్పూన్లు |
| గడ్డ పెరుగు | : | 2 కప్పులు |
| కాచి చల్లార్చిన పాలు | : | 1 కప్పు |
| పచ్చి కొబ్బరి తురుము | : | 1/2 కప్పు |
| కొత్తిమీర తురుము | : | 1 స్పూను |
| పచ్చి మిర్చి తురుము | : | 1 స్పూను |
| ఎండు మిర్చి | : | 2 |
| కరివేపాకు | : | 2 రెమ్మలు |
| ఆవాలు | : | 1/4 స్పూను |

ఉప్పు తగినంత..

**విధానం :** ఒక పాత్రలో పెరుగు వేసి గిలకొట్టి పాలు కలపాలి. కొబ్బరి, కొత్తిమీర, పచ్చిమిర్చి తురుములతో పాటు ఉప్పుకూడా వేసి బాగా కలపాలి. తరువాత ఇడ్లిలను తురుముగా చేసి పై మిశ్రమంతో కలపాలి. తరువాత కడాయిలో నూనె పోసి ఎండు మిర్చి, ఆవాలు, కరివేపాకుతో తాళింపు పెట్టి దాన్ని ఇడ్లి మిశ్రమంలో కలపాలి. ఇడ్లీలు తినడానికి యిష్టపడిని వాళ్లు ఈ ఉప్మాని యిష్టంగా తింటారు.



**మీకు తెలుసా ..**

ఎవరైన ఆవులించడం చూస్తే 55% శాతం మంది అయిదు నిమిషాల లోపల ఆవులిస్తారు. చివరకు ఆవులింతల గురించి పుస్తకాలలో చదివినా చాలా మందికి ఆవులింతలు వచ్చేస్తాయి.




# శ్రీ వేంకటేశ్వర టెలికమ్యూనికేషన్స్

OFFER ! OFFER !!

Airtel

ఎక్స్‌క్లూజివ్ అవుట్‌లెట్

లైఫ్‌టైమ్ ప్రీపేడ్ ~~399~~

ఆంధ్ర మహాసభ జీవిత సభ్యులకు మరియు వారి కుటుంబం వారికి కేవలం

రూ॥ 249

ఈ అవకాశం జూన్ 7, 2008 వరకే



Nokia, Sony, Motorola & Samsung మొబాల్స్ అతి అక్కువ ధరలో దొరుకును మీరు ఫోన్ చేసి అడుగ వచ్చును.

Advt.

Contact : AEO, Opp. B.D.D. Chawl No. 112- 111, S. S. Amrutwar Marg, Worli, Mumbai - 18. Phone : 9892568205 / 9833055862

# S. V. CLASSES
SINCE : 1985

*(The Scholar's Classes)*

NOW ENROLL FOR **REGULAR BATCHES**

- **XII - COMMERCE**
- **X (S.S.C) - REGULAR & PVT.**

SPECIAL BATCHES FOR
- **V - VI - VII - VIII - IX**

***FAILED IN VIII, IX..? DON'T WORRY !!***

## PASS S.S.C. PRIVATELY

**REGULAR LECTURES WILL COMMENCE FROM 09-6-2008**

**Shop No.2, Opp. B.D.D. Chawl No. 110, S.S.Amrutwar Marg, Worli, Mumbai - 18.**

**CONTACT BETWEEN : 10 A.M. to 1 P.M. 5 P.M. to 9 P.M.**

**Narayan Asam**

**Mobile: 9820741721**
**9322746905**

**Resi. : 2494 1240**

# Vidhya lifters

**SUPPLIERS OF : FORKLIFTS**






Advt.

**B.D.D. Chawls No. 58, Room No. 6, Worli, Mumbai - 400018.**

సెల్ నం.: 09322271121

**నర్సింగ్ రచ్చ**
(బచ్చు బాయి)

# సిటిజన్ ట్రావెల్స్

ఇంటర్ నెషనల్ డోమెస్టిక్ విమానం టికెట్లు
బుకింగ్ (ఓ.కె) చేసి ఇవ్వబడును.



# CITIZEN TRAVELS

## INTERNATIONAL & DOMESTIC AIR TICKETING

Advt.

**Office : 110/2 &4, B.D.D. Bldg., S.S. Amrutwar Road, Worli, Mumbai -18.**
**Tel. : 2493 3195, 2498 3759,**
**Fax: 24918557.**
**Resi. : 9322271121, Mobile : 98690 84669**
**Email : citizentravels@gmail.com**

"గ్రహణానికీ, పాణిగ్రహణానికి తేడా ఏమిటి ?"

"గ్రహణం ఒక్క రోజులో వదులుతుంది.

పాణిగ్రహణం అలా కాదు, జీవితాంతం వదలదు"






" మీకు మొన్న యాక్సిడెంట్ అయినప్పట్నుండి మీరు మరీ రాక్షసంగా ప్రవర్తిస్తున్నారేమిటి అని అడిగింది

"నేనేం చేయాలి..? అప్పుడు నాకు ఎక్కించింది నీ రక్తమే కదా"

అన్నాడు భర్త.

ఒక యువకుడు కంగారు స్థితిలో, పిచ్చి చూపులతో ఓ ఆఫీసర్‌ను బిక్షం అడిగాడు

"ఎందుకు ? తాగుతావా..?

" అబ్బే లేదండి !"

" మరి ! పేకడతావా...?"

" అబ్బే లేదండి !"

"అయితే మా యింటికి రా! మా ఆవిడకు పరిచయం చేసి, తాగనివాడు, పేకాడని వాడి స్థితి ఎలా ఉంటుందో చెప్పాలి."





పక్కింటి బామ్మగారు పోయి పది రోజులైంది. 3 రోజులు చంటి వాళ్ల అమ్మనాన్నలతో కల్సి వాళ్ళింటికి భోజనానికి వెళ్లొస్తున్నాడు.

" అమ్మా ! మనం కూడా ఇట్లా అందరిని భోజనానికి ఎప్పుడు పిలుస్తాం" అడిగాడు చంటి.

" వెళ్ళి మీ బామ్మకు అడుగు" అంది తల్లి విసుగ్గా.

బ్రిటిష్ పార్లమెంటులో మాట్లాడుతూ చర్చిల్ ఒకసారి " ఈ సభలో సగం మంది చవటలు" అనేశాడట. దీనికి విపక్షాలు విపరీతంగా మండి, చర్చిల్ క్షమాపణచెప్పాలనీ పట్టుపట్టారట. అప్పుడు చర్చిల్ లేచి " అయాం సారీ! ఈ సభలో సగం మంది చవటలు కాదు" అన్నాడట.



జనతా ప్రభుత్వం హయాంలో జరుగుతున్న కొట్లాటలు చూసి, ఓ విలేఖరి అప్పటి మంత్రి వాజ్‌పేయి గారిని అడిగాడు "ఏంటండీ ...! ఈ కోట్లాటలు" అని. దానికి వాజ్‌పాయ్ సమాధానం యిస్తూ "ఇది సర్కారు - కారు కాదు గేర్లు వేయగానే పరుగెత్తేందుకు ...!! "



# ఆరోగ్య దర్పణం

## వడదెబ్బ /Sun stroke / Heat stroke

**వడదెబ్బ అంటే ?**

ఎండకాలంలో వచ్చే జ్వరం, అతిసారము, చికెన్‌పాక్స్, జాండీస్ **(Hepatitis)** వాటి మాదిరే, కేవలం ముదిరిన ఎండల్లో తిరుగుట, ప్రయాణం చేయుట, ఆటలు ఆడుట, కూలీ పని చేయుట వలన సూర్య తాపానికి గురి అవడమే "వడదెబ్బ" **(Heat stroke).**

ఇది ప్రాణాపాయంగల వ్యాధి. శరీరంలో ఉష్ణోగ్రత 104F దాటి జ్వరంతో నాడీ మండల వ్యవస్థ చెడి **Convulsions, Deliruim, Coma** లాంటి ఉపద్రవములో **Brain, Liver, Kidney, Muscles and Lungs** దెబ్బతీసి 10-15% రోగులను చంపేదే **Sun stroke.**

**ఏమౌతుంది ...?**

- Sun stroke బారిన రోగి 104 F కంటె ఎక్కువ జ్వరం లో నాడి మండలము వ్యవస్థపై దాని ప్రభావము.
- నీరసం, నిస్సత్తువ, శరీరంలోని నీళ్లు తగ్గిపోవుట (Weakness, Dehydration)
- గుండె నార్మల్ కంటే ఎక్కువ కొట్టుకొనుట (Trachy cardia), Hypertension (BP తగ్గుట), Hyperpyrexia (తీవ్ర జ్వరం). Hepato, Renal failure (కాలేయం, మూత్రపిండాలు పని చేయక పోవుట, Coma (అపస్మారక స్థితిలోకి వెళ్లుట) తర్వాత మరణం.

**రిస్కు ఎవరికి :**

- పిల్లలకు, వృద్ధులకు.
- Outdoor ఆటలు ఆడే ఆటగాళ్లకు.
- ఎండల్లో పనిచేసే కూలీలకు / తిరిగే వ్యక్తులకు.
- మధ్యపాన ప్రియులకు,
- అతి స్థూల కాయులకు.
- B.P. హృద్రోగులకు.
- మానసిక రోగులకు.



**ప్రాథమిక చికిత్స :**

- వీలైనంత వరకు ఎండలో వెళ్లక పోవడం (Prevention)
- Ice ముక్కలు, చల్లని నీళ్ళ ద్వారా శరీర ఉష్ణోగ్రత తగ్గించడం. విశాలంగా గాలి తగిలే చోట పడుకోవడం.
- స్పృహలో యున్నట్లయితే Head low position లో పడుకోబెట్టి Electoral లాంటి ద్రవాలను త్రాగించడం. నిమ్మరసం, కొబ్బరి నీళ్లు తాగించడం.
- Ice Pads ను చంకల్లో, గజ్జల్లో, నుదుటిపై పెట్టి Rapid cooling చేయుటం.
- C.N. S. Hospitalization చేయుట ఉత్తమం.

**- డా॥ తాటి నరహరి**

### గమనిక



జులై 2008 మాసంలో, మాతృ రాష్ట్రంలోని ప్రముఖ సాహితీ వేత్తలు మరియు ముంబై తెలుగు రచయితల సాక్షిగా, **"లత సాహిత్యం - చెలం సాహిత్యం"** పై ఆంధ్ర మహాసభ ప్రాంగణంలో చర్చాగోష్ఠి నిర్వహించాలనుకుంటున్నాం. వివరాలు సమయానుకూలంగా మీకు తెలియ జేస్తాం.

ప్రధాన సంపాదకులు

# 'పద్య' విహారం



ఖగపతి అమృతము తేగా
భుగభుగమని పొంగచుక్క
భూమిని వ్రాలెన్
పొగచెట్టై జన్మించెను
పొగ తాగని వాడు దున్నపోతై పుట్టున్!

ఇది మహాకవి హాస్యంగా చెప్పిన పద్యం. అనుసరించే ప్రయత్నం చేయవద్దని మనవి. ఆలా చేస్తే **"అప్పుమణి రాందాస్"** ఊరుకోదని గ్రహించాలి.



ఉద్ధరే దాత్మనాత్మానాం
ఆత్మాన మవసాదయేత్
ఆత్మైవహ్యాత్మనో బంధుః
ఆత్మైవ రిపురాత్మనః

అంటే, ఆత్మను ఆత్మే ఉద్ధరించుకుంటుంది. ఆత్మను ఆత్మే పడగొడుతుంది. మనకి మనమే శత్రువులం. మనకి మనమే మిత్రులం. పైకి ఎదగాలన్నా, పతనానికి జారాలన్నా మనమే కారణం.

మీకు తెలుసా .. అశ్వం మీద ఉన్నట్టుగా వీరుల శిల్పాలు చెక్కినప్పుడు, గుర్రం ముందుకాళ్ళు రెండు గాల్లో ఉంటే అతడు యుద్ధం చేస్తూ మరణించినట్టు, ఒక్క కాలే గాల్లోవుంటే గాయాలతో బాధపడి తర్వాత చనిపోయినట్టు, నాలుగు కాళ్ళూ భూమ్మీదే ఉంటే సహజ మరణం పొందినట్టు.







# ఆరెంజ్ టూర్స్

Advt.

## ORANGE TOURS

### MUMBAI TO JAGTIAL

ముంబయి నుండి జగిత్యాల వరకు
ప్రతి రోజు లగ్జరి వీడియో కోచ్
మ॥ 12.30 గం॥లకు

భోధన్ • నిజామాబాద్ • కమ్మర్ పెల్లి • మెట్‌పెల్లి • కోరుట్ల • జగిత్యాల

తేది : 01/06/2008 నుండి Non Stop ముంబాయి నుండి నిజామాబాద్ వరకు.
(మధ్యలో ప్యాసింజర్‌ను ఎక్కించుకోబడదు)

Head Office.. బి.డి.డి. చాల్ నం. 111/1 , వర్లి, ముంబయి - 400018.
022-69503886 / 9892998879 / 9869007939

**Prop. Sada**
**Mobile : 9320659747**
**Office : 32415454**



# RAINBOW
## DIGITAL STUDIO

- Digital Photography
- Video Shooting
- Video Live Mixing
- CD to Print
- Memrory Card to print

**Covert V.H.S./ Handy Camera to V.C.D or D.V.D**

# AIR
# RAIL / BUS
## TICKET BOOKING CENTER
## DOMESTIC & INTERNATIONAL

Advt.


**CONTACT : 9321215454, 9867210871, 32415454.**

**Shop No. 3 Dr. Kharude Market. Adarsh Nagar. Mumbai - 30**

'వైష్ణోదేవి' **శుభవార్త** యాత్ర

**'వైష్ణోదేవి'** మహిమల గురించి తెలియని వారు ఎవరూ లేరు. అమ్మలగన్న అమ్మ వైష్ణోదేవి పిలుపు రావడం, ఆ తల్లిని దర్శించుకొని ధన్యులు కావడం ఎంతో పుణ్యం చేసుకుంటే తప్ప సాధ్యంకాదు. ఎత్తైన పర్వతాలు దాటుతూ, 'జైమాతాదీ' అని దిగంతాలు ప్రతిధ్వనించేలా జయఘోషకావిస్తూ, ఆ తల్లి దర్శనానికి తండోపతండాలుగా జనం వెళ్తుంటారు. ఎంతో కష్టతరమైన ఈ యాత్రను జనం ఎంతో యిష్టంగా, భక్తి భావంతో పూర్తి చేసుకుంటారు. అలాంటి యాత్రను ఆంధ్ర మహాసభ మీకై ఏర్పాటు చేస్తోంది. గత పదకొండు సంవత్సరాలుగా ఈ యాత్రను ఘనంగా నిర్వహిస్తున్న "మాతా వైష్ణోదేవి ప్రచార సమితి" ఆధ్వర్యంలో ఈ యాత్ర నిర్వహించ బడుతుంది.

**పవిత్ర శ్రావణ మాసంలో వైష్ణోదేవి - చండీగఢ్ మనసాదేవి, నైనా దేవి యాత్రలను ప్రత్యేక రైలు ద్వారా జరుపుతారు.**





**యాత్ర ప్రారంభం 16/8/2008 శనివారం**

**యాత్ర ముగింపు 24/8/2008 ఆదివారం**

| కిరాయి | III Tier Non A/C | III Tier A/C |
|---|---|---|
| పెద్దలకు | 7,100 | 10,500 |
| పిల్లలకు | 6,100 | 9,500 |

ఈ మొత్తంలో అన్ని ఖర్చులు ఉంటాయి.

మంచి హోటళ్లలో భోజనం, విశ్రాంతి, భజనలు, స్థానికంగా అయ్యే రావాణా ఖర్చులు అన్నీ కూడా ఇందులోనే ఉంటాయి.

**అన్ని ఖర్చులు వారివే**



| | |
|---|---|
| 16/8/2008 | బాంద్రా నుండి 11.00 గ॥లకు బయలు దేరును. |
| 17/8/2008 | రైలు ప్రయాణం. |
| 18/8/2008 | జమ్ము చేరుకొని 'మా భగవతీ చౌకి' దర్శనం |
| 19/8/2008 | ఉ॥ 5.30 నుండి వైష్ణోదేవి దర్శన యాత్ర ప్రారంభం |
| 20/8/2008 | జమ్ము స్టేషన్ నుండి మ॥ 1.00 గ॥లకు చండీగఢ్ ప్రయాణం. |
| 21/8/2008 | ఉ॥ 9.00 చండీగఢ్ చేరి స్థానిక మనసాదేవి దర్శనం. |
| 22/8/2008 | ఉ॥ 8.00 నైనా దేవి దర్శన యాత్ర, రాత్రి చండీగఢ్ తిరిగి వచ్చి 11.00 గ॥లకు ముంబై తిరుగు ప్రయాణం. |
| 23/8/2008 | ప్రయాణం. |
| 24/8/2008 | ముంబై చేరిక. |



ఈ చక్కటి ఆధ్యాత్మిక యాత్రావకాశాన్ని

పొందాలనుకునే వారు

ఆంధ్ర మహాసభకు 15 జూన్, 2008 వరకు సంప్రదించండి,

ఫోన్ : 24144377/88



# విద్యార్థుల కోసం ...

**జూ**న్ వచ్చేసింది, స్కూళ్ళు, కాలేజీలు తిరిగి తెరుచుకుంటున్నాయి. అడ్మిషన్లు, ఫీజులు, సీట్లు దొరికిన వారిలో పొంగి పొరలే సంతోషం, దొరకని వారు కృంగిపోయే విషాదం.. అంతా గందరగోళం.. ఇహ చదువులు మొదలవుతాయి. కొందరు ఇష్టపడి చదువుతారు – కొందరు కష్టపడి చదువుతారు. ఇష్టపడి చదవాలంటే కష్టపడాల్సిందే.. ఇష్టంగా చదివితే కష్టంగా అనిపించదు.



**“సుకార్థీ చేత్ త్యజేత్ విద్యా**
**విద్యార్థి చేత్ త్యజేత్ సుఖమ్**
**సుఖార్థినఃకుతో విద్యా**
**కుతో విద్యార్థినస్సుఖమ్”**

అంటే.....

సుఖం కావాలంటే చదువు వదులుకోవాలి – చదువు కావాలంటే సుఖం వదులుకోవాలి – సుఖం కోరేవారికి చదువబ్బదు. విద్యార్థికి సుఖమెలా ఉంటుంది...? అర్జునిడి దృష్టి పక్షి కన్నుపై ఉన్నట్టు విద్యార్థి దృష్టి కేవలం చదువుమీదే ఉండాలి.

తల్లితండ్రులు ఎన్నో ఆశలతో, ఆకాంక్షలతో, కష్టనష్టాలు భరిస్తూ పిల్లల్ని చదివిస్తుంటారు. ఆ విషయం గ్రహించి పిల్లలు కూడా ఎంతో బాధ్యతగా విద్యనభ్యసించాలి. ప్రతిక్షణాన్ని అధ్యయానికి అంకితం చేస్తూ, విజ్ఞానం సంపాదించుకొని, తల్లిదండ్రులకు సంతృప్తిని కలిగించి, తద్వారా దేశ ప్రగతికి దోహదపడాలి.



**క్షణశఃకణశశ్చైవ**
**విద్యాం అర్థంచ సాధయేత్**
**క్షణే నష్టే కుతో విద్యా**
**క్షణే నష్టే కుతో ధనం**

అంటే...

విద్యనూ, విత్తాన్ని సంపాదించేవాడు, క్షణాన్ని, కణాన్ని అంటే దాన్యపుగింజను కూడా వృధా చేయొదు. ప్రతిక్షణం, ధాన్యపు గింజలా అమూల్యమైనది. అది తిరిగిరాదని భావార్థం.

విద్యార్థుల ముఖ్య ఉద్దేశ్యం, విద్యార్జనేగాబట్టి మిగతా అనవసర విషయాలపై మనసు లగ్నం చేయకుండా, సమయాన్ని పాటిస్తూ, పరీక్షల్లో విజయం సాధించే విషయంలో కృత నిశ్చయం, ధృడ సంకల్పం కలిగి ఉండాలి.

**కాక చేష్టా బకో ధ్యానం**
**శ్వాస నిద్రా తదైవచ**
**స్వల్పాహరీ గృహత్యాగే**
**విద్యార్థీ పంచలక్షణం**

అంటే విద్యార్థికి అయిదు లక్షణాలుండాలి.

**ఒకటి :** కాకి తన ఆహారాన్ని వదిలి ఎలా దూరంగా వెళ్ళదో విద్యార్థికి కూడా ఆ ధోరణి ఉండాలి.


**రెండు :** కొంగలా విద్యను పొందే లక్ష్య సాధనలో ఏకాగ్రత కలిగి ఉండాలి. దీన్నే " బకోద్యానం" అంటారు.

**మూడు :** కుక్కలా చిన్న అలికిడైన నిద్రలేచేలా అప్రమత్తుడై ఉండాలి. మొద్దు నిద్రపోకుండా అనుక్షణం జాగరూకతతో ఉండాలి.

**నాలుగవది :** తక్కువగా తినాలి. అట్లాగనీ మరీ తక్కువగా తింటే నీరసమొచ్చి బలహీనులవుతారు. అయితే మరీ ఎక్కువగా తినొద్దు, ఆయాసంతో సోమరులవుతారు.

**అయిదవది :** అగ్గిపెట్టెలా మారిపోయిన యింట్లో చదివితే అంతా గందరగోళమే. అమ్మ చూసే సీరియళ్లు, చెల్లె చూసే మ్యూజిక్‌షోలు, తమ్ముడి క్రికెట్టు, నాన్న న్యూస్, విద్యార్థులను డిస్టర్బ్ చేస్తుంటే, విద్యార్థులు గ్రూపులుగా ఏర్పడి, ఏదో ప్రశాంతంగా ఉండే స్థానంలో చదువుకుంటే బాగుంటుంది.

ఒక్క మాటలో చెప్పాలంటే – విద్యార్థులు **PLATE** వదలాలి.



P = **అంటే Postponment అంటే, వాయిదావేయడం**

L = **అంటే Lazyness అంటే, సోమరిగా ఉండడం**

A = **అంటే Absenteism అంటే, గైర్హాజరుకావడం**

T = **అంటే Television అంటే, టి.వి. చూడడం**

E = **అంటే Exclussive sleep అంటే, అతినిద్ర**

**ఇవ్వన్నింటినీ అంటే, PLATE ని విసిరెయ్యాలి. అప్పుడు మీరు కష్టంగా చదివినా, ఇష్టంగానే ఉంటుంది.**

**మరి.. బెస్ట్ ఆఫ్ లక్.....!!**

✤ ✤ ✤

**మీకు తెలుసా !**

**మూడు తెలివైన కోతుల పేర్లు మీకు తెలుసా ?**
**చెడు చూడకు అనేది మిజారు - చెడు వినకు అనేది మీకజారు - చెడు అనకు అనేది మజారు.**

**అల్ఫబెటికల్ పద్ధతిలో ఉన్న అతిపెద్ద ఆంగ్లభాషా పదం "ఆల్మోస్ట్" అనేది.**

**కుందేలు మరియు రామచిలుకలు తల వెనుకకు తిప్పకుండానే తమ వెనుక ఉన్నవాటిని చూడగలవు.**

**రాబందులు దాదాపు నలభై కిలోమీటర్ల దూరం నుండే వాసనను పసిగట్టగలవు.**

**1849లో డేవిడ్ అబిసన్ అమెరికాకు ఒక్కరోజు అధ్యక్షునిగా నియమితుడయ్యాడు. ఆ రోజులో ఎక్కువ భాగం అతడు నిద్రపోతూ గడిపాడు.**

## ఓ మానవా....

సాహితీ దర్పణం

కవిత

నీవు
పుట్టావని తెలుసుకొనే
సూర్యుడు
నేత్రదానం చేయనేర్చాడు
రక్త సంబంధాన్ని పెంచుకున్నాడు

నీవు
బ్రతకాలని గుర్తించే నేలతల్లి
కడుపు తీపిని పంచ నేర్చాది
గుండె బరువును మోయ నేర్చాది

నీవు
ఎదగాలని పసిగట్టే నీరు
నోటి దాహం తీర్చ నేర్చాది
గాలి భాహుశక్తికి ఎగర నేర్చాది

ఓ మానవా...
నీ ప్రతిభా సామర్థ్యం
అపారం – అనంతం
నీ ముందు వేద తత్వశాస్త్రాల
బల మెంత ? బరువెంత ?
విహంగ విహారాల విలువెంత
నీ ముందు భేద బావజాలాల
లోతెంత ? పట్టెంత ?

**– మచ్చ ప్రభాకర్,**
**ముంబయి**

## తాత చెప్పులు

సాహితీ దర్పణం

కవిత

**డో**ప్పల్లా వంగి
మూలన కనబడుతున్నాయే...
అవే.. మా తాత చెప్పులు.
అన్ని వేళలా...
ఆయనకు బాసటగానిలిచి
బాటను చూపాయి
ఆయన పాదధూళిని అద్దుకున్న
ఘనత వాటికుంది
ముళ్ళను... పుష్పాలను
ఎండను... వానను స్పర్శించడంలో
సమ భావాన్ని చూపి
తమ స్థిత ప్రజ్ఞతను చాటుకొన్నాయి
ఎన్నోఏళ్ళు
తాతతో సహవాసం చేసిన ఇవి
ఆయన మధుర స్మృతులకు
సాక్షీభూతంగా నిలిచాయి.
అసలు సిసలైన తోలుతో
రూపుదిద్దుకొన్న గర్వం కాబోలు
కిర్రు కిర్రు మంటూ
అందరి దృష్టి నాకర్షించేవి
తాత యిప్పుడు లేక పోయినా
పచ్చబొట్టులా అచ్చుయిఉన్న
ఆయన పాదముద్రలు
ఈ చెప్పుల్లో భద్రంగా
తల దాచుకున్నాయి.

**– దాస్యం సేనాధిపతి**
**కరీంనగర్**

## సంతాపం

**మ**హిళాశాఖ సభ్యురాలు పి. భారతలక్ష్మి భర్త గారైన **పి. సత్యనారాయణమూర్తి** తేది **14-5-2008** నాడు స్వర్గస్తులైనందుకు సంతాపం ప్రకటిస్తూ, భగవంతుడు వారి ఆత్మకు శాంతి కల్గించాలనీ ప్రార్థిస్తున్నాం.

**ధ**ర్మకర్తల మండలి కార్యదర్శి వినాయక రామారావు గారి పితృదేవులు పరమపదించినందుకు చింతిస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని ప్రకటిస్తూ, భగవంతుడు దివంగతులైన వారి ఆత్మకు శాంతి చేకూర్చాలనీ ప్రార్థిస్తున్నాం.

# మంచి మాటల దర్పణం



నాయకుడికి సహనం ఎక్కువగా ఉండాలి.




గుడ్డివాడికి ఏ రంగైనా ఒక్కేటే



గొప్పపనులు చేయడానికి కావల్సింది ఓపిక



ఆత్మవిశ్వాసంతో పని చేసే వాడే విజయాల రుచి ఆస్వాదించగలడు.



ఆలలు కలలు చెదిరి పోయేవే, నమ్మకం మాత్రం చెదిరి పోకుండా చుసుకోవాలి.



ఆగ్రహం అందరమెక్కతే ఆలోచన నిష్క్రమిస్తుంది.



యుద్ధంలో ఓటమిక కృంగిపోవద్దు పాల్గొన అమే విజయం ముందుజాగ్రత మనిషికి టార్చ్‌లైట్ వంటిది.

# శ్రీ వేంకటేశ్వర టెలికమ్యూనికేషన్స్

Airtel

ఎక్స్‌క్లూజివ్ అవుట్‌లెట్

మా వద్ద ఒరిజినల్ చార్జర్స్, బ్యాటరీలు,మెమోరి కార్డులు తక్కువ ధరలో లభించును.

Advt.

## ఎయిర్‌టెల్ NCV 299 పోస్ట్‌పేడ్ ప్లాన్

**నెలకు రూ॥ ౨౯౯ రెంటల్ కు ౨50 నిమిషములు ఉచితం.** (అన్ని లోకల్ కాల్స్ చేయవచ్చును)

| | | |
|---|---|---|
| అవుట్‌గోయింగ్ లోకల్ కాల్స్ కు | - | 50 పైసలు. |
| ఎస్.టి.డి ధరలు | - | 1.50 పైసలు. |
| ఎస్. ఎం. ఎస్. ధరలు | - | 50 పైసలు (లోకల్ & ఎస్.టి.డి.) / రూ॥ 5.00 (ఐ. ఎస్. డి) |

**కార్డు ధర : రూ॥ 99 + డిపోసిట్ : రూ ॥ 500 = 600**

**మహాసభ సభ్యులకు కెవలం రూ॥ 350 మాత్రమే మరియు ఒక ప్రిపెడ్ కార్డు ఉచితం.**

**Contact : AEO, Opp. B.D.D. Chawl No. 112- 111, S. S. Amrutwar Marg, Worli, Mumbai - 18. Phone : 9892568205 / 9833055862**

---

VOLTAS LIMITED A TATA Enterprise | DAIKIN | HITACHI Inspire the Next | LG

**Prop. :Vinay Kumar Anand**

**Mobile: 9987322236**

# Summer King



**Air-Condition & Refrigeration engineers SALES, SERVICE, Hire & Repair**

Advt.

## ANNUAL MAINTENANCE CONTRACT

**All Type of Air Condition with Dautables**

**SH-18, Plot No.1, Daulat Nagar, CHS., A/1B, Wing Link Rd. Extn. Santa Cruze, West Mumbai-400054**

# In this month



**8th June, 08(Sunday) At 6 P. M.:**

A Classical **Bharatanatyam** by Singarmani

**Mrs. Subhashini Giridhar** &

**Karnatak Sangeet** (vocal)

by Well Known Singer **Mrs. Shobha Ramesh**

***It is a unique programme Please don't Miss it.***



**14th June, 08 (Saturday) : Mahila Shakha**

**From 3 P. M. onwards "*SANDADE SANDADI*"**

A programme for Women





**FOLK DANCES**

**28th June, 08 (Saturday) :**

**From 6.30 P. M. onwards**

**JANAPADA PROGRAMMES**

**SPORTS NOTICE :**

**For the Free Coaching of Volleyball & Badminton Please contact 'The Bombay Andhra Mahasabha & Gymkhana' Tel : 24144377/88**

**You all are requested to come Andhra Mahasabha to enjoy indoor & outdoor Games**


## దర్పణం లో ప్రకటన రేట్లు

| | | | |
|---|---|---|---|
| బ్యాక్ కవర్ (ఫుల్ పేజి కలర్) | రూ॥ 3,000/- | బ్యాక్ కవర్ (ఇన్ సైడ్ కలర్) | రూ॥ 2,000/- |
| ఇన్‌సైడ్ కవర్ పేజి కలర్ | రూ॥ 2,000/- | బ్లాక్ & వైట్ ఫుల్ పేజి | రూ॥ 1,000/- |
| బ్లాక్ & వైట్ హాఫ్ పేజి | రూ॥ 600/- | బ్లాక్ & వైట్ పావు పేజి | రూ॥ 350/- |

- ప్రకటన సంబంధిత వివరాలు మాకు ప్రతి నెల 20వ తేది లోపు చేరాలి.
- చెక్కులు/డ్రాఫ్టులు 'The Bombay Andhra Mahasabha & Gymkhana' పేరుమీద తీయాలి.
- సభ్యుల ప్రకటనలకు 10%(Discount) రిబేటు ఇవ్వబడును

మూడు నెలలకై, ఆరునెలలకై, సంవత్సరానికై ఒకే సారి ఆర్డర్ ఇచ్చు వారికి ధరలలో రాయితీలు ఇవ్వబడును. వివరాలకు సంప్రదించండి. ఫోన్ నం. 24144377/88, 98690 79306, 98929 98879.



# Mangalore

## Jewellery Works

**(Where Customer's Satisfaction is a Continuing tradition)**

WE HAVE NO BRANCH



# Gold & Diamond

## Jewellery



**11/12-A, Bhiwandiwala Building,**
**L.N. Road, Matunga (C.Rly),**
**Mumbai - 400019.**

**Tel. : 2414 4911, 2414 3262.**

Advt.